DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, డిసెంబర్ 30, 2025

## రేణుక కనుసైగల్లో గురజాల గోపి రాజకీయ పునరాగమనం



- పార్టీ కోసం పోరాటాల పునాది వేసిన గురజాల
- పినపాకలో కాంగ్రెస్ ఉనికి కాపాడిన కరడుగట్టిన లీడర్
- ధర్నా, రాస్తా రోకాల్లో ముందువరుసలో గోపి
- మహిళా శక్తికి బలం చేకూర్చిన గోపి సేవలు
- రేణుక అక్షరమండలి పేరుతో సామాజిక ఉద్యమాలు
- రాజకీయాల్లో మరింత చురుకైన పాత్రకు సిద్ధమవుతున్న గోపి

12 లో




2 లో

# భద్రగిరిలో వైభవంగా తెప్పోత్సవం






- ఊరేగింపుగా గోదావరి తీరానికి రామయ్య
- ముక్కోటి వేడుకల్లో పరవశించిన భక్తజనం
- భద్రాద్రి క్షేత్రం రామనామ స్మరణతో మార్మోగింది
- గంటపాటు కొనసాగిన జలవిహారం
- గోదావరి తీరానికి పోటెత్తిన భక్తులు
- భక్తుల రద్దీతో సందడిగా మారిన భద్రగిరి క్షేత్రం
- నేడే వైకుంఠ " ఉత్తరద్వార " దర్శనం

### నదీ తీరంలో మిరుమిట్లు గొలిపే కాంతులతో మనోహరంగా గోదావరి తీరం

### కమనీయంగా శ్రీ సీతారామచంద్ర స్వామివారి తెప్పోత్సవం

వేద పండితుల మంత్రోచ్ఛరణలు, భక్త జనుల జయజయ ధ్వానాల నడుమ సీతాలక్ష్మణ సమేతుడైన రామచంద్రస్వామి గోదావరిలో జల విహారం చేశారు. రాములోరి నదీ విహారంతో గోదావరి తల్లి పులకించగా ఈ దృశ్యాలను చూస్తూ భక్తులు రామనామ స్మరణ చేశారు. దీంతో భద్రగిరి క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం కనుల పండుగగా సాగింది. ఉదయం నుంచే ఆలయంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. - భద్రాచలం, (డిడి9 వార్త )



## గిరిజన సంక్షేమమే లక్ష్యం

- ఐటీడీఏ పీవో బి. రాహుల్
- చలితీవ్రత దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- గిరిజన దర్బార్‌లో అర్జీల స్వీకరణ.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశం

4 లో



11 లో

## రిజర్వేషన్లకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ పూర్తిగా వ్యతిరేకం

- బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పోరాటం చేయటం లేదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు





# భద్రగిరిలో వైభవంగా తెప్పోత్సవం



- ఊరేగింపుగా గోదావరి తీరానికి రామయ్య
- ముక్కోటి వేడుకల్లో పరవశించిన భక్తజనం
- భద్రాద్రి క్షేత్రం రామనామ స్మరణతో మార్మోగింది
- గంటపాటు కొనసాగిన జలవిహారం
- గోదావరి తీరానికి పోటెత్తిన భక్తులు
- భక్తుల రద్దీతో సందడిగా మారిన భద్రగిరి క్షేత్రం
- నేడే వైకుంఠ " ఉత్తరద్వార " దర్శనం

**నదీ తీరంలో మిరుమిట్లు గొలిపే కాంతులతో మనోహరంగా గోదావరి తీరం**

**కమనీయంగా శ్రీ సీతారామచంద్ర స్వామివారి తెప్పోత్సవం**

## నేడే మహా ఘట్టం.. వైకుంఠ ద్వార దర్శనం

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఆలయంలో అత్యంత కీలకమైన వైకుంఠ ద్వార దర్శనం (ఉత్తరద్వార దర్శనం) జరగనుంది. తెల్లవారుజామునే స్వామివారు భక్తులకు ఉత్తర ద్వారం గుండా దర్శనమివ్వనున్నారు. ఈ వేడుకను వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వేలాదిగా భక్తులు భద్రాద్రికి చేరుకున్నారు.

భద్రాచలం ,డిసెంబర్ 29 (డిడి9 వార్త )

## దర్బార్ సేవ అనంతరం..

పగల్ పత్తు ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తుల వద్ద విశ్వక్సేన పూజ, పుణ్యావాచనం చేశారు. ఉదయం సేవాకాలం, తిరుమంగై ఆళ్వార్ పరమప దోత్సవం జరిపించారు. మధ్యాహ్నం రాజభోగం, శాత్తుమురై, పూర్ణ శరణాగతితో పగల్ పత్తు వేడుక ముగిసింది. గర్భగుడిలో ప్రభుత్వోత్సవం(దర్బార్ సేవ) నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా గోదావరి నదీ తీరానికి తీసుకెళ్లారు. మార్గమధ్యంలో భక్తులు "శ్రీరామ జయరామ "జగదాభిరామ జానకిరామ " నామస్మరణలతో జయజయ ధ్వానాలు చేశారు. పల్లకీ ముందు పలువురు కోలాట మాడుతుండగా, స్వామి వారిని దర్శించుకునేందుకు దారి పొడవునా భక్తులు బారులుదీరారు. గోదావరి నదీ తీరానికి చేరాక అర్చకులు పుణ్యజలాలతో హంస వాహనాన్ని సంప్రోక్షణ చేసి ఆలయ అర్చకులు గోదావరి నదికి చీర పసుపు కుంకుమలతో హారతి సమర్పించారు. ఆ తర్వాత స్వామి వారిని హంసవాహనం లో ఏర్పాటు చేసిన పచ్చిపూల మండపంలో తూర్పు ముఖంగా వేంచేపు చేశారు. ఈ సందర్భం గా వేదపండితులు చతుర్వేదాలు, నాళాయిర దివ్య ప్రబంధం, పంచసూత్రాలు, స్తోత్రాలు పఠించారు. అనంతరం మంగళహారతి, చక్రపొంగలి నివేదనతో పాటు సుమారు గంట పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా హారతి ఇచ్చి దర్శనానికి అనుమతి ఇచ్చారు.

## ఉత్తర ముఖంగా..

ఆగమ శాస్త్ర పూజాదికాలు పూర్తయ్యాక సాయంత్రం 6-07 గంటల సమయంలో ఉత్తర ముఖంగా గోదావరి నదిలో హంస వాహనం కదిలింది. విద్యుద్దీప కాంతులతో ధగధగా మెరుస్తున్న హంస వాహనం, అందులో ఆశీనులైన సీతారాములను చూసేందుకు భక్తులు పోటీ పడ్డారు. తెప్పోత్సవం మొదలైన వెంటనే నదికి ఆవలి తీరంలో ఏర్పాటు చేసిన కళ్ళు మెరిమెట్లు గొలిపే బాణసంచా కాల్చడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోదావరి జలలపై ప్రతిబింబించిన రంగురంగుల వెలుగులు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. నది తీరంలో కుటుంబ సమేతంగా కూర్చుని భక్తులు ఈ వేడుకను కనులారా తిలకించారు. అశేష భక్తజన సందోహంతో గోదావరి పరివాహక ప్రాంతం జనసంద్రంగా మారింది. ఒక్కో పరిక్రమాణానికి సగటున 10 నిమిషాల సమయం పట్టింది. మొత్తంగా ఆరు పరిక్రమణాలు రాత్రి 7-01 గం టలకు పూర్తయ్యాయి. తెప్పోత్సవం ముగిసిన అనంతరం సీతారాములను తిరిగి ఆలయానికి తీసుకొచ్చారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తెప్పోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరి తీరంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. ఏరు ఉత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వేదికపై శాస్త్రీయ, గిరిజన సంప్రదాయ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. తెప్పోత్సవానికి పల్లకీలో స్వామి వారు వెళ్లే సమయంలో పల్లకీ ముందు వివిధ కోలాట సంస్థల ఆధ్వర్యంలో మహిళలు చేసిన ప్రదర్శనలు విశేషం గా ఆకట్టుకున్నాయి. పురుషోత్తపట్నం నుంచి వచ్చిన మహిళల బృందం చేసిన డప్పు నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## నేడు జరగనున్న వైకుంఠ

ఉత్తరద్వార దర్శనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ అధికారులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని దర్శన క్యూలు, బ్యారికేడ్లు, తాగునీటి సౌకర్యాలు, వైద్య శిబిరాలు, పారిశుధ్య ఏర్పాట్లు, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, అధికారు ల సూచనలకు సహకరించి వైకుంఠ ద్వార దర్శనం ద్వారా భద్రాద్రి రాముడిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీవో రాహుల్, ఏ ఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈవో ఈ ఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర తదితరులు పాల్గొన్నారు.

**కట్టుదిట్టమైన భద్రత..:** తెప్పోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.











# పంట మార్పిడి, పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు మేలు:మరియన్న



**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 29:**

సోమవారం మహబూబాబాద్ మండలంలోని పలు గ్రామాలను శాస్త్రవేత్తలు మరియు అధికారుల బృందం సందర్శించి రైతులకు మిరప, కూరగాయలు, పండ్ల తోటలలో ప్రస్తుత చలి వాతావరణం, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు మరియు ఆయిల్ పామ్ సాగు అంతర పంటల సాగు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ బూడిద బూజు తెగులు, ఎండు తెగులు, తెల్లదోమ, పేను బంక, తదితర రసం పీల్చే వాటి నుండి ఉద్యాన పంటలను సకాలంలో సంరక్షించుకోవాలని తెలిపినారు. రైతులు ఎత్తు మడులు, మల్చింగ్, సేంద్రియ ఎరువులు, ఫెర్టిగేషన్, వేప నూనె, పంట మార్పిడి తదితర విషయాలను పాటించాలని అన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వి. సురేష్, డా. సాయి కృష్ణ నిఖిల్, కూరాయల పరిశోధన స్థానం, రాజేంద్రనగర్, హైదరాబాద్, డా. అడ్లూరి ప్రశాంత్, హెడ్ & శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధనా స్థానం, మల్యాల, జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ అధికారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

# కబ్జాకు గురవుతున్న మల్లంపల్లి పంచాయతీ స్థలాన్ని కాపాడండి

- టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్,
- మల్లంపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీదర సంతోష్,
- బీజేవైఎం జనరల్ సెక్రటరీ కత్తి హరీష్



**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

మల్లంపల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన 16 గుంటల భూమిని కబ్జా కాకుండా గ్రామపంచాయతీకి చెందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈరోజు అఖిలపక్షం ఆధ్వర్యంలో ములుగు అడిషనల్ కలెక్టర్ గారిని నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.

2011 వ సంవత్సరంలోనే భూమిని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకోవాలని జడ్జిమెంట్ వచ్చిన ఇంతవరకు వాటిని స్వాధీనం చేసుకోకుండా ఉండడం వలన కొంతమంది వ్యక్తులు వాటిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని దయచేసి ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి గ్రామానికి సంబంధించిన భూమిని గ్రామపంచాయతీకి కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలని వారు కోరారు. కొంతమంది అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అధికారుల దృష్టికి అఖిలపక్షం నాయకులు కోగిల మహేష్, చీదర సంతోష్ కత్తి హరీష్ తీసుకెళ్లారు. వారం రోజుల్లో భూమిని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకోవాలని లేకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో అదే భూమిలో టెంటు వేసి కార్యక్రమం చేపడతామని తెలిపారు. కోట్ల విలువ చేసే భూమిని రక్షించుతామని కచ్చితంగా మల్లంపల్లి మండల కేంద్రంలో ఉన్న ఏ ఒక్క గజం భూమిని కూడా కబ్జా చేయాలని ప్రయత్నించిన వారిపై పోరాడతామని వారు తెలిపారు. నూతన మండలంలో వివిధ ప్రభుత్వ ఆఫీసులో నిర్మించేందుకు వీలుగా ఆ 16 గుంటల భూమిని ఉపయోగించాలని వారు అడిషనల్ కలెక్టర్ ని కోరారు.

---

# కుటీర పరిశ్రమలతోనే గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధి

- శ్రీ ముత్యాలమ్మ గ్రూపునకు రూ. లక్ష చెక్కు పంపిణీ చేసిన ఐటీడీఏ పీఓ రాహుల్



**భద్రాచలం, డిసెంబర్ 29 (డిడి9 వార్త)**

ఆదివాసీ గిరిజన మహిళలు ఐకమత్యంతో ఉండి, స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్లో చర్ల మండలం సున్నం గుంపు గ్రామానికి చెందిన 'శ్రీ ముత్యాలమ్మ జాయింట్ గిరిజన మహిళా సొసైటీ' సభ్యులకు వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ, ముడిసరుకు కొనుగోలు నిమిత్తం లక్ష రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ మాట్లాడుతూ.. గిరిజన మహిళలు కేవలం తమ కుటుంబాన్ని పోషించుకోవడమే కాకుండా, పదిమందికి జీవనోపాధి కల్పించే స్థాయికి ఎదగడం సంతోషకరమన్నారు. చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఇప్పపువ్వు లడ్డూలు, ఇప్పపువ్వు బార్స్, నల్లేరు పచ్చడి వంటి పోషక విలువలున్న ఆహార పదార్థాల తయారీలో ఈ బృందం చూపిస్తున్న చొరవను ఆయన అభినందించారు.

మహిళలు సేకరించిన ఇప్పపువ్వు నిల్వ చేసుకోవడానికి, ఆహార పదార్థాల తయారీకి అవసరమైన వలలు, డ్రమ్స్, గ్యాస్ స్టవ్, గిన్నెలు, సోలార్ ప్రెషర్ కుక్కర్లు వంటి సామగ్రి కొనుగోలుకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని పీఓ తెలిపారు. మహిళలంతా కలసికట్టుగా ఉండి, సొసైటీని లాభాల బాటలో నడిపిస్తూ తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్ ) డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, గ్రూపు మహిళలు సున్నం సమ్మక్క, రమాదేవి, ఈశ్వరి, వేల్పుల దేవి, శిరీష, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

---



## 63వ శ్రీ శ్రీ శ్రీ మహా

# ముక్కోటి ఉత్సవాలు

- శ్రీ కోదండరామ రమా సహిత సత్యనారాయణ స్వామి వాళ్ళ ఆలయం నారాయణపురం
- అంగరంగ వైభవంగా జరుపుతున్న ఆలయ కమిటీ చైర్మన్ నారదాసు*పూర్ణచంద్ర రామారావు
- ఏకాహం భజన బృందం కొట్టే గంగన్న కాపు*చిన్నంశెట్టి* శ్రీనివాస్ , చందా చిన్న రామారావు ఆధ్వర్యంలో మహా భజన శ్రీరామసంకీర్తన (ఏకాహం)

**అశ్వరావుపేట:(డిడి 9 వార్త)**

నారాయణపురం లో కొలువైన శ్రీ కోదండరామ రమా సహిత సత్య నారాయణ స్వామి ఆలయంలో ఈరోజు నుంచి ముక్కోటి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఎంతో అద్భుతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు 29వ తారీఖున మంగళ తోరణాలు ,అఖండ దీపారాధన, కలిసస్థాపన ,ఏకాహము (శ్రీ రామ నామ సంకీర్తన )ప్రారంభం నారాయణపురం శ్రీరామ భక్త భజన బృందం మరియు తూర్పు గోదావరి జిల్లా భజన బృందం వారిచే శ్రీరామ రామ సంకీర్తన జరుపబడును

30 వా తారీఖున మంగళవారం ఉదయం 10 గంటలకు

శ్రీ రమా సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రతములు జరుపబడును కావున యావన్మంది భక్తులు వచ్చి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతములు చేయించుకోగలరని ఆలయ కమిటీ తెలపటమైనది

ఈ యొక్క కార్యక్రమంలో అర్చకులు బాన్సుంచి సంతోష్ శర్మ మరియు గ్రామ పెద్దలు మడకం ఆంధ్రయ, చందా లక్ష్మీ నరసయ్య ,నిర్మల పుల్లారావు ,చిన్నంశెట్టి వెంకట నరసింహం ,ఆకుల శ్రీను, కూకటి రామారావు చెడె రాంబాబు, నులకని శ్రీనివాస్, కేశెట్టి ప్రసాద్, చందు వెంకట మునలయ్య చందా రామారావు, చిన్నంశెట్టి నాగేంద్ర, పసుపులేటి నరేష్ ,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

---

## నిస్వార్థ సేవకుడు

# భూక్య జంపన్న

- నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు,కంటి ఆపరేషన్ ల నిర్వహణ
- నిరుద్యోగ యువతి యువకుల కోసం మెగా జాబ్ మేళ
- క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం
- గిరిజన గుడాలలో నిత్యవసర వస్తువుల పంపిణీ
- ప్రజా సేవకై పరితపిస్తూ,ముందుకు సాగుతున్న యువ కిరీటం.

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన వెంటనే ఆదరించి ,ఆపన్న హస్తం అందించడంలో ఆయన రూటే సపరేటు.

విద్యార్థుల ఉన్నతమైనా చదువుల కోసం ఎంతోమంది విద్యార్థులకు కాలేజీ ఫీజు, ఎగ్జామ్ ఫీజు కట్టి వారి చదువుకు ఆటంకం కలగకుండా అనేక సహాయసహకారాలు అందించిన విద్యదాత భూక్య జంపన్న.

# హామీ నెరవేచ్చేందుకు సర్పంచి కృషి

- లక్ష్మీదేవి పేటలో రామాలయ నిర్మాణానికి శ్రీకారం



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు గాను లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ కృషి చేస్తున్నారు. ఇచ్చిన హామీల కోసం ఆమె మంత్రి సీతక్కని కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. మొదటగా గ్రామంలో రామాలయ నిర్మాణానికి పూనుకున్నారు. దీనికోసం కాను రాజేశ్వర్ రావు పల్లి గ్రామంలో ఉన్న పాత పాఠశాల భవనాన్ని తొలగించి భూమిని చదును చేయించారు. సర్పంచి బాధ్యతలు చేపట్టిన 10 రోజులలోపే రామాలయానికి శ్రీకారం చుట్టడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పంచెకట్టు వేడుకలకు హాజరైన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బోనకల్,డిసెంబరు 29(డీడీ9 వార్త):**
మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన పేరబత్తిని చిరంజీవిప్రమీల యొక్క కుమారుల యొక్క పంచెకట్టు వేడుకలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల సురేష్,పంది రామారావు,డేగల వేలాద్రి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉసికల రమేష్,లంజపల్లి చలమయ్య,గంగాధరి శ్రీను, బొల్లెపొగు నాగేశ్వరరావు,కుమ్మవరపు భుజంగరావు,మోదుగు కిరణ్ తదితరులు పాల్గోన్నారు.



# నాగమ్మ దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్

**బోనకల్,డిసెంబర్ 28,(డీడీ9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు బీపీ నాయక్,తన స్నేహితుడు భూతాల శివ నాయనమ్మ దివంగత భూతాల నాగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా బీపీ నాయక్ నాగమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. నాగమ్మ కుమారులు రాజు వారి కుటుంబ సభ్యులను బీపీ నాయక్ పరామర్శించి,ఈ బాధాకర సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకుడు గుగులోతు ధనుష్, మనవడు శివ భూతాల,ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమమే లక్ష్యం ఐటీడీఏ పీవో బి. రాహుల్

- చలితీవ్రత దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- గిరిజన దర్బార్‌లో అర్జీల స్వీకరణ.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశం



**భద్రాచలం, డిసెంబర్ 29 (డిడి9 వార్త)**
గిరిజన గ్రామాలలో ఉదయం పూట దట్టమైన పొగమంచు కమ్ముకుంటున్న నేపథ్యంలో, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల భద్రతపై వార్డెన్లు, హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. ముఖ్యంగా ఉదయం వేళ పిల్లలు బయటికి వచ్చే సమయంలో జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తప్పని సరిగా అందేలా యూనిట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ గిరిజన దర్బార్‌లో ఎక్కువగా పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్, బోరు, మోటారు సౌకర్యాలు, గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా, జీవనోపాధి పెంపొందించుకునేందుకు వ్యక్తిగత రుణాలు, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాలలో ఉపాధి కోసం శిక్షణలు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం కోసం ఆర్థిక సహాయం, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం, అలాగే కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు రుణాల కోసం గిరిజనులు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అన్ని దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఐటీడీఏ పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి, హెచ్ఎంటీసీ ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ వేణు, డీటీఆర్ఓ (ఎఫ్ఆర్) లక్ష్మీనారాయణ, డీఎంజీసీ సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణతో పాటు వివిధ విభాగాలకు చెందిన నరేందర్, జోగారావు, భార్గవి, మమత తదితరులు పాల్గొన్నారు

# రైతుల వ్యవసాయ పంటల పరిస్థితులను అడిగి తెలుసుకున్నమనాలి ఠాగూర్ రామగుండం ఎం ఎల్ ఎ రాజ్ ఠాగూర్ సతీమణి

- రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రైతులను కలిసిముచ్చటించిన-రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్



**పెద్దపల్లి జిల్లా, (డి డి 9 వార్త ) డిసెంబర్ 29**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామంలోరామగుండం ఎం ఎల్ ఎ రాజ్ ఠాగూర్ సతి మణి మనాలి ఠాగూర్ పర్యటించి పొలాల్లో నాట్లు వేసిన రైతులను కలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి సాగు పరిస్థితులు, పంటల వివరాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు.అలాగే నాడు నేడు ఒక అధికారం లేకున్నా ఉన్న ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకే నేను అంకితం అంటూ మన రాజన్న మీ వెంటే ఉంటూ మీకు సహాయ,సహకారాలు అందిస్తూ ఉండడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యేగాఈరోజు ఉన్నా కూడా లేకున్నా కూడా మీకు ఎప్పుడు ఆపద వచ్చిన నేనున్నానంటూ మీకు సేవలు చేస్తూ మీ అన్న రాజు ఠాగూర్ ఎప్పుడు మీకు తోడుగా ఉంటాడని మీకు సేవకుడిగా సేవ చేస్తాడని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠా గూర్ తెలిపారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గత పాలనలో ఒక్క పంటకే నీళ్లు రావడం ఎంతో కష్టంగా ఉండేదని ప్రస్తుతం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కృషితో రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందుతుండటంతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామనితెలిపారు.సాగునీటిసదుపాయాలు మెరుగుపడడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిందని, రైతుల జీవనప్రమాణాలుమెరుగయ్యాయని పేర్కొంటూ, ఇందుకు కారణమైన ఎమ్మెల్యే కి రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ను తదితరులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రజలు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణను కాపాడాలి

- -చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,
- డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో పాన్ ఇండియా ఇన్విరాన్మెంటల్ లీగల్ లీటరసి అండ్ కమ్యూనిటీ ప్రొటక్షన్ ఇనిషేటివ్ 2025 ప్రోగ్రాంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు.నేటి రక్షణే రేపు సురక్షితమని, పర్యావరణ సమతుల్యాన్ని పరిరక్షించి జీవరాశులను కాపాడాలని,సహజ వనరులను పరిరక్షించాలని, రాజ్యాంగం లోని 21వ నిబంధన ప్రకారం జీవించే హక్కులో భాగంగా ఆరోగ్యకరమైన పర్యావరణ హక్కులుంటాయని, విద్యార్థులందరు పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని, అదేవిదంగా ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కె. రాజేందర్,పి. మల్లయ్యమరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐటీడీఏ సమిష్టి కృషితోనే రాష్ట్రస్థాయిలో గుర్తింపు

- గిరిజన సంస్కృతికి ప్రతీకగా ట్రైబల్ మ్యూజియం
- క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించడం గర్వకారణం
- త్వరలో నిరుద్యోగులకు గ్రూప్స్ శిక్షణ
- వచ్చే ఏడాదికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి



**భద్రాచలం, డిసెంబర్ 29 (డి డి9 వార్త )**

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో పనిచేస్తున్న యూనిట్ అధికారులు, కింది స్థాయి సిబ్బంది సమిష్టిగా, కష్టపడి పనిచేయడం వల్లే రాష్ట్రంలోనే మన ఐటీడీఏకు మంచి పేరు వచ్చిందని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రశంసించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

**విద్య, క్రీడా రంగాల్లో రికార్డు స్థాయి విజయాలు**

ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది కృషి వల్ల పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచామన్నారు. విద్యార్థులకు డైట్ ఛార్జీలు సక్రమంగా అందుతున్నాయని, క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ వల్ల భద్రాచలం ఐటీడీఏ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

**గిరిజన సంస్కృతికి ప్రపంచ గుర్తింపు**

భద్రాచలంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం ద్వారా గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని ఆయన వివరించారు. గిరిజనుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని, కోయ భాషా అభివృద్ధికి, ఎథ్నో కల్చర్ పరిరక్షణకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. గిరిజనుల గోత్రాల వివరాలతో కూడిన బుక్లెట్‌ను రూపొందిస్తున్నామని, త్వరలోనే గిరి బజార్ ద్వారా 'గిరి మార్ట్' అందుబాటులోకి తెస్తామని పీవో తెలిపారు.

**ఉపాధి అవకాశాలు - భవిష్యత్ ప్రణాళిక**

నిరుద్యోగ యువతకు ఎల్.ఎం.ఎల్ డ్రైవింగ్ శిక్షణకు 30 మందిని ఎంపిక చేశామని, త్వరలో గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా గిరిజన మహిళలు చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది గిరిజన అభివృద్ధి కోసం మరిన్ని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, సిబ్బంది ఇదే స్ఫూర్తితో సమయపాలన పాటిస్తూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, గురుకులం ఆర్.సి.ఓ అరుణకుమారి, ఏవో సున్నం రాంబాబు, డీటీఆర్ వైఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, జీసీసీ డీఎం సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, వివిధ శాఖల పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా జైలు తప్పదు

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్




**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 29:**

మహబూబాబాద్ జిల్లా పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గాలిపటాల ఎగరవేతకు యువత సిద్ధమవుతున్న తరుణంలో, ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకే ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి కలిపిన దారం) వినియోగం వల్ల పక్షుల మెడలు, రెక్కలు కోసుకుపోవడం, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడటం, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్పీ వివరించారు. ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిన ఈ నిషేధిత మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.చైనా మాంజా విక్రయం లేదా వినియోగంలో పాల్గొన్నవారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నిషేధిత మాంజా నిల్వలు, విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి, ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగరవేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# కూచిపూడి నృత్యంలో... "కార్తీక" ప్రతిభ...!

- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో దక్కిన చోటు





**మంథని, డిసెంబర్ 29 (డిడి 9 వార్త);**

హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 27న నిర్వహించిన కూచి పూడి నాట్య ప్రదర్శనలో కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన ఉద్దమారి శంకర్ లావణ్య ల కుమార్తె "కార్తీక " పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించింది.

కార్తీక గత కొంత కాలంగా కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రదర్శనలతో రాణిస్తుంది. మంచిర్యాల జిల్లా మందమర్రి లోని మోడల్ స్కూల్ లో 7 వ తరగతి చదువుతుంది. అదే మందమర్రిలోని శ్రీసాయి నాట్య కళానిలయంలో కార్తీక మూడు సంవత్సరాల గా గురువు అశ్విని ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతుంది.

ఈ నెల 27న హైదరాబాద్ లోని గచ్చి బౌలి స్టేడియంలో నిర్వహించిన సామూహిక కూచిపూడి నృత్య పోటీల్లో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానా న్ని సంపాదించింది. గిన్నిస్ బుక్ స్టానం సంపాదించడంతో పాటు, సర్టిఫికెట్ పతకాన్ని సాధించి కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రదర్శనతో మండలానికి వన్నె తెచ్చింది. గచ్చిబౌలి వేదికగా 7 వేల మంది చిన్నారులు ప్రదర్శించిన సామూహిక నృత్య పోటీల్లో కార్తీక ప్రతిభ చూపి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లను సొంతం చేసుకోవడం పట్ల తల్లిదండ్రులు శంకర్ లావణ్య లు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, కమాన్ పూర్ మండలంలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో గోదావరిఖనిలో పోలీస్ నాకాబంది

- అక్రమాలు, నేరాల నియంత్రణే లక్ష్యం
- ప్రజలు పోలీసులకు సహకరించాలి : డీసీపీ బి. రామ్ రెడ్డి


**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 29 (డిడి9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కట్టుదిట్టమైన పోలీస్ నాకాబంది నిర్వహించారు. మంచిర్యాల డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వులతో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ పర్యవేక్షణలో, వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ నాకాబందీలో అక్రమ రవాణా, గంజాయి తదితర మత్తు పదార్థాల నియంత్రణ, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి వాహనాలకు జరిమానాలు విధించారు. డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ.... నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, డిసెంబర్ 31న ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంట్లోనే జరుపుకోవాలని, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# హన్మకొండలో బాల వికాస నీటి శుద్ధీకరణ పథకం గ్రామ నాయకుల శిక్షణ కార్యక్రమం

**మంథని, డిసెంబర్ 29(డిడి 9 వార్త);**



హన్మకొండలో నిర్వహించిన బాల వికాస నీటి శుద్ధీకరణ పథకం గ్రామ నాయకుల శిక్షణ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య , ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ , వార్డు సభ్యులు కాల్వ రజిత-శ్రీనివాస్ మరియు వార్డు సభ్యులు కన్నూరి శశికుమార్ హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామస్థాయిలో స్వచ్ఛమైన తాగునీటి సరఫరా ప్రాముఖ్యత, నీటి శుద్ధీకరణ విధానాలు, ప్లాంట్ నిర్వహణ, ప్రజల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో బాల వికాస నీటి శుద్ధీకరణ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో గ్రామ నాయకుల పాత్ర కీలకమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గ్రామ ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్న ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

# విశ్రాంత సింగరేణియిల ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం

- **భారీగా హాజరైన విశ్రాంత కార్మికులు.**

**మంథని, డిసెంబర్ 29 (డిడి 9 వార్త);**

ఆల్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత సింగరేణి కార్మికుల ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయి రామ్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విశ్రాంత కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ హాజరై మాట్లాడారు. విశ్రాంత కార్మికులు సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. విశ్రాంతి అనంతరం కూడా కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై సంఘం ద్వారా పోరాటం కొనసాగాలని సూచించారు.

కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ, పెన్షన్, సీఎంపీఎఫ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలపై ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశం ద్వారా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నామని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# దివ్యాంగులకు వివాహ నగదు ప్రోత్సాహ పథకం:జిల్లా సంక్షేమ అధికారి సవిత

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్.29:**



రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ, హైదరాబాదు వారి ఆదేశాల మేరకు దివ్యాంగులు, సకలాంగుల మధ్య వివాహానికి మరియు దివ్యాంగులు, దివ్యాంగుల మధ్య వివాహానికి 1 లక్ష రూపాయల నగదు ప్రోత్సాహంగా అందజేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి సవిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

కావున జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు వివాహం జరిగిన సంవత్సరంలోపు www.telangana.epass.gov.in వెబ్సైట్ నందు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్ట్‌లా...

- **ప్రజా ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తరు**
- **మాజీ సర్పంచ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కనవేన శ్రీనివాస్.**




**మంథని, డిసెంబర్ 29(డిడి 9 వార్త);**

గతంలో తాము చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరితే అక్రమ అరెస్ట్ లకు పాల్పడటం విడ్డూరంగా ఉందని మాజీ సర్పంచ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కనవేన శ్రీనివాస్ విమర్శించారు. పెండింగ్ బిల్లుల కోసం చేపట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమ నేపథ్యంలో మంథని పోలీసులు పలువురు సర్పంచ్‌లను ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకుండా ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. సామాన్య ప్రజలను అక్రమ కట్టడాల పేరుతో ఇండ్లు కూల్చివేస్తూ కాలం వెల్లదీస్తోందని ఆయన దుయ్యబట్టారు. తమకు రావాల్సిన బిల్లుల కోసం ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, చివరకు ఛలో అసెంబ్లీ ముట్టడికి శ్రీకారం చుడితే అక్రమంగా అరెస్ట్‌లకు పాల్పడతోందని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమంపై నిర్లక్ష్యం చేస్తున్న ప్రజాప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని ఆయన అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో గాజులపల్లి సర్పంచ్ కరెంగుల సుధాకర్. మల్లేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ రవి ఉన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ లీగల్ సెల్ అభ్యర్థులను గెలిపించాలి

- **అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి అవకాశం – తాజుద్దీన్ బాబా మహమ్మద్ (అడ్వకేట్) పిలుపు**



**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 29 (డిడి9 వార్త):**

రాబోయే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు తాజుద్దీన్ బాబా మహమ్మద్ (అడ్వకేట్) పిలుపునిచ్చారు. టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ కాంపల్లి ఉదయ్ కాంత్‌లకు మద్దతుగా ప్రతి అడ్వకేట్ తమ ఓటును వినియోగించాలని కోరారు. జూనియర్ అడ్వకేట్లు, మహిళా అడ్వకేట్లు, సీనియర్ అడ్వకేట్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బార్ కౌన్సిల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే అవకాశం కాంగ్రెస్ లీగల్ సెల్ అభ్యర్థులతోనే సాధ్యమని ఆయన తెలిపారు. కావున ప్రతి అడ్వకేట్ మొదటి ప్రాధాన్యతగా కాంగ్రెస్ లీగల్ సెల్ అభ్యర్థులకు ఓటు వేసి వారి గెలుపుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ కబడ్డీ పోటీలపై జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్షా

**పినపాక , డిసెంబర్ 29 (డి డి 9 వార్త)**




పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 7వ తేది నుండి 11వ తేది వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించే 69వ అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు విజయవంతం చేయడం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి కోరారు. సోమవారం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల యజమానులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏడుళ్ల బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ పోటీలు విజయవంతం చేయడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అదే విధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా ఈ టోర్నమెంటు విజయవంతం చేయడం కోసం సహకరించాలని కోరారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి ఏర్పాట్లు, రవాణా ఏర్పాట్లకు ప్రైవేటు పాఠశాలల యజమానులు సహకరించాలని కోరారు. పోటీల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, క్రీడా మైదాన సన్నద్ధత, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి, భోజన ఏర్పాట్లపై మండల అధికారులతో విస్తృతంగా చర్చించారు. క్రీడాకారుల భద్రత, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి పోటీలు కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, క్రీడా సంఘాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సంకీర్త్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యనిర్వహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, పిడి వీరన్న, సీనియార్ పిడి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, ప్రైవేటు పాఠశాలల యజమానులు గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, యూసఫ్, బండారు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు....



# నాగపల్లి గ్రామంలో పైప్‌లైన్ మరమ్మతులు

**మంథని, డిసెంబర్ 29 (డిడి 9 వార్త)**

రామగిరి మండలం నాగపల్లి గ్రామంలోని గోషిక గట్టయ్య ఇంటి ముందర గ్రామపంచాయతీ తాగునీటి పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీని గుర్తించి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టారు. ఉపసర్పంచ్ వ్యాసం సతీష్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది ఈ పనులు నిర్వహించారు. తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా వేగంగా చర్యలు తీసుకోవడంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆర్జీ–3 జీఎం సుధాకర్ రావు పదవి విరమణ – కార్మికుల ఘన సత్కారం

**మంథని, డిసెంబర్ 29(డిడి 9 వార్త);**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు పదవి విరమణ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం సుధాకర్ రావు కాంట్రాక్ట్ కార్మికులతో మాట్లాడి, వారి ఉద్యోగ భద్రత, వేతనాలు, రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు.

కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ సింగరేణి యాజమాన్యం కట్టుబడి ఉండాలని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జీఎం తెలిపారు. కార్మికులు కూడా ఆయన సేవలను ప్రశంసిస్తూ, తమ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించిన తీరును గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, కార్మికులు మోహన్, తిరుపతి, రవి, రమేష్, రజిత, లక్ష్మి, రాణి, రేణుక, అనిల్, సంతోష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పథకం నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వ కుట్ర

**మంథని, డిసెంబర్ 29(డిడి 9 వార్త);**



పేదల జీవనాధారమైన ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

అనంతరం ఉపాధిహామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ నాగెపల్లి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతియాదవ్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం దేశంలోని కోట్లాది పేద కుటుంబాలకు జీవనాధారమని, అలాంటి పథకాన్ని బలహీనపరిచే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.

మహాత్మా గాంధీ ఆశయాలతో రూపుదిద్దుకున్న ఉపాధిహామీ పథకాన్ని రాజకీయ ఉద్దేశాలతో నిర్వీర్యం చేయడం ప్రజావ్యతిరేక చర్యగా అభివర్ణించారు. పేదల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.





# నవ సమాజ నిర్మాణం కోసం అధ్యయనం ఆయుధం కావాలి

- **పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

**బోనకల్,డిసెంబర్ 29,(డీడీ9 వార్త):**

నూతన సమాజ నిర్మాణం కోసం అధ్యయనం ఆయుధం కావాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అన్నారు. ఆదివారం రాత్రి ముష్టికుంట్ల సిపిఎం కార్యాలయంలో నూతనంగా స్టడీ సర్కిల్ ను ప్రారంభించారు. కన్వీనర్ పిల్లలమర్రి వెంకట అప్పారావు అధ్యక్షతన జరిగిన స్టడీసర్కిల్ లో అధ్యయనం ప్రాధాన్యత గురించి పల్లా కొండలరావు క్లాస్ బోధించారు. సమాజంలో విలువలు కోల్పోతున్నాయని ప్రతి ఒక్కరూ అంగీకరిస్తున్నారనీ, ప్రజల ఆరోగ్యం, మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని బాధపడుతున్నారని తెలిపారు. అయితే ఇందుకు గల కారణాలు ఏమిటి? పరిష్కారం ఏమిటి? అన్నది తెలుసుకోకపోతే పరిస్థితి మరింత ప్రమాదంలోకి నెట్టివేయబడుతుందన్నారు. లాభం కథ, దోపిడీ మూలాలు, ప్రక్రుతిని ప్రజలను కాపాడుకోవడం ఎలా? ఎందుకు?, శాస్రీయ భావాలు పెరగకపోతే జరిగే నష్టం ఏమిటి? అనేవి తెలుసుకోకుండా సమాజాన్ని సక్రమమైన మార్గంలో నడిపించలేమన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా, రాజకీయాలను అధ్యయనం చేయకుండా, రాజకీయాలను మార్చకుండా మంచి సమాజం ఏర్పడడం అసాధ్యమన్నారు. ఏది మంచి రాజకీయం, ఏది చెడ్డ రాజకీయం అన్నది తెలుసుకోవడానికి, తెలుసుకుని నూతన సమాజాన్ని ఏర్పరచడానికి శక్తివంతమైన నాయకులను, కార్యకర్తలను తయారుచేయడానికి అధ్యయనం అన్నది ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. వీర తెలంగాణ పోరాట కాలం నుండి అనంతరం కూడా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ముష్టికుంట్ల గ్రామానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. ముష్టికుంట్ల గ్రామంలో ప్రారంభమైన స్టడీ సర్కిల్ ద్వారా శాస్త్రీయ ధ్రుక్పథం పెంచేందుకు మంచి విషయాలను అధ్యయనం చేయాలని కోరారు. పిల్లలలోనూ, యువకులలోనూ సమాజం పట్ల, మానవీయ విలువల పట్ల , శ్రమ విలువ పట్ల, దోపిడీ గురించి అవగాహన పెంచాలని కోరారు. ఇప్పటికే మండల కేంద్రంలో స్టడీసర్కిల్ విజయవంతంగా నడుస్తోందని గ్రామస్థాయిలో ముష్టికుంట్లలో ప్రారంభించడం హర్షణీయమని, ముష్టికుంట్ల స్పూర్తితో మరిన్ని గ్రామాలలో సమాజాన్ని మార్చే అధ్యయన కేంద్రాలు ఏర్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సి.పి.ఎం గ్రామ కన్వీనర్ దొప్పా కొరివి వీరభద్రం, శాఖ కార్యదర్శులు కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, దూబా భద్రాచలం, బూర్గుల అప్పాచారి, మాజీసర్పంచ్ బంధం రాజ్యం, డాక్టర్ హస్సేన్, పండగ ఆదినారాయణ, బొడ్డుపల్లి బ్రహ్మం, దూబ గోపి, దారగాని ముత్యం తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 17, ఎస్.జి.ఎఫ్.ఐ జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన మంథని విద్యార్థి

**మంథని, డిసెంబర్ 29 (డిడి 9 వార్త);**

27, 28 తేదీలలో గోదావరిఖని ఆర్.సి.ఒ.ఏ క్లబ్ లో పెద్దపల్లి జిల్లా ఎస్.జి.ఎఫ్.ఐ సెక్రటరీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహించటం జరిగింది. ఇట్టి పోటీలలో మంథని జె.కె.ఏ షోటోఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇనిస్ట్రక్టర్ కోండ్ర నాగరాజు గారి విద్యార్థి డి. దేవాన్ష్, అండర్ 17, 62 కెజీ లో అత్యధిక ప్రతిభను కనబరచి గోల్డ్ మెడల్ గెలుపొంది, తెలంగాణ తరపున జనవరి నెల పూణే లో జరగపోయే ఎస్.జి.ఎఫ్.ఐ జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపీక కావటం జరిగింది. సెలక్ట్ అయినా క్రీడాకారుణ్ణి జె. కె. ఏ సౌత్ జోన్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

# నాగేపల్లికి ప్రతిరోజూ హాస్పిటల్ బస్సు సేవలు – గ్రామస్తులకు సర్పంచ్ చొరవతో లాభం

**మంథని, డిసెంబర్ 29(డిడి 9 వార్త);**

కరీంనగర్‌లోని ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యం నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య-సుధాకర్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్ దివ్య హాస్పిటల్ యాజమాన్యంతో చర్చించారు.

గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజూ ఉదయం 8:30 గంటలకు హాస్పిటల్ బస్సును పంపించాలని సర్పంచ్ కోరగా, హాస్పిటల్ యాజమాన్యం వెంటనే సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు ప్రతిరోజూ ఉదయం 8:30 గంటలకు బేగంపేట ఎక్స్ రోడ్-నాగేపల్లి వద్ద బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

గ్రామస్తులు తమ ఆధార్ కార్డు మరియు ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని వస్తే, సంబంధిత వైద్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించి తిరిగి హాస్పిటల్ బస్సులోనే గ్రామానికి పంపిస్తామని హాస్పిటల్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ విలువైన అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యానికి సర్పంచ్ కొండవేన దివ్య-సుధాకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.






# సిఐటియు నాయకత్వంపై ఆరోపణలు వారంలో నిరూపించాలి

- **లేకపోతే బేషరతుగా క్షమాపణ చెప్పాలి. రియాజ్ అహ్మద్‌కు హెచ్చరిక**
- **న్యాయపోరాటానికి సిద్ధం : ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 29 (డిడి9 వార్త):**
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీవన్ బ్రాంచ్ కమిటీ సమావేశంలో ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ... సిఐటియు నాయకత్వంపై రియాజ్ అహ్మద్ చేస్తున్న అవినీతి ఆరోపణలను వారం రోజుల్లో నిరూపించాలని డిమాండ్ చేశారు. నిరూపించకపోతే బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే న్యాయపోరాటానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల సొంతింటి పథకం కోసం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి చేస్తున్న పోరాటానికి కార్మికుల నుంచి విస్తృత మద్దతు ఉందని తెలిపారు.

# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 30:**
పుస్తె, మట్టెలు కేవలం స్వర్ణకారులు మాత్రమే తయారుచేసి విక్రయించేలా అలాగే 50 సంవత్సరాలు పైబడిన స్వర్ణకారులకు పెన్షన్ అమలు చేసేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చిత్రపటానికి రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక స్వతంత్ర చౌక్ లో క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి మాట్లాడుతూ కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్వర్ణకారుల గురించి ఈరోజు జరిగిన అసెంబ్లీ సమావేశాలలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, రామగుండం కార్పోరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్‌కుమార్, కోశాధికారి కట్టా శ్రీధరాచారి, నాయకులు శ్రీరామోజు సత్యనారాయణ, శ్రీరామోజు జగన్, గాలిపెల్లి రమేష్, బొజ్జ పురుషోత్తం, గడ్డం వెంకటేశ్వర్లు, కందుకూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు లయన్స్ క్లబ్ కు గోబల్ సర్వీసెస్ సర్వీస్ అవార్డు

- **బెస్ట్ సెక్రెటరీ అవార్డు అందుకున్న లయన్ చుంచు రమేష్**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320f ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు నైట్ కార్యక్రమం శాయంపేట లయన్స్ భవనంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడినది.202425 సంవత్సర కాలంలో చేసిన సేవలను గుర్తించి గుర్తించి ములుగు లయన్స్ క్లబ్ కు గ్లోబల్ సర్వీస్ ఆక్టివిటీ అవార్డుతోపాటు బెస్ట్ సెక్రటరీగా లయన్ చుంచు రమేష్,బెస్ట్ కోశాధికారిగా సానికొమ్ము రవీందర్ రెడ్డి రెడ్డికి లయన్ కుందూరు వెంకట్ రెడ్డి డిస్ట్రిక్ట్ గవర్నర్ 2024 25 ప్రస్తుత గవర్నర్ చంద్రశేఖర ఆర్య,ఎఫ్ వి డి జి, ఎస్ వి డి జి,పి డి జి పలువురు జిల్లా లయన్స్ నాయకుల చేతుల మీదుగా అవార్డును అందుకోవడం పాటు సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య, కుందూరు వెంకట్ రెడ్డి(202425) డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు వివిధ రకాల సేవా కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు బ్లడ్ క్యాంపులు హెల్త్ క్యాంపులు అవసరార్థులను ఆదుకోవడం లో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ (202425)లయన్ మెరుగు రమేష్, సెక్రటరీ లయన్ చుంచు రమేష్, జిల్లా చైర్పర్సన్ కొండి సాంబశివ ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డులు అందుకున్నారు.

# పెరిక సంఘం జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశం విజయవంతం చేయాలి

- **- రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య**



**కరకగూడెం , డిసెంబర్ 29 (డి డి 9 వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం నూతన కమిటీ ఎన్నిక సమావేశం కార్యక్రమం జనవరి 4 వ తేదీన పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద భవానీ ఫంక్షన్ హాల్ లో జరగనున్న నూతన కమిటీని విజయవంతం చేయాలని రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రంగారావు గారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ అంకతి ఉమామహేశ్వరరావు గారు, జిల్లా కార్యదర్శి పూజారి వెంకటేశ్వర్లు గారు, రాష్ట్ర నాయకులు తిప్పని శ్రీనివాస రావు గారు, పిలుపునిచ్చారు. సోమవారం కరకగూడెం మండలంలోని అనంతారం, కరకగూడెం, భట్టుపల్లి గ్రామాలలో పెరిక సంఘం కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల ఐక్యతగా ఉండాలని అప్పుడే మనకు గుర్తింపు ఉంటుందన్నారు. నూతనంగా గెలిచిన ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని సంఘంలోని 41 గ్రామాల పేద కుటుంబంలోని ఒకరికి చొప్పున 41 కుట్టు మిషన్లు హైద్రాబాద్ సంఘీయులు గౌ.శ్రీ కానుగంటి శ్రీనివాస్ గారు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక మరియు జిల్లా కమిటీ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంకతి మల్లికార్జున్ రావు గారు, చిట్టి వెంకటేశ్వర్లు, అత్తె నాగేశ్వరరావు, కొమ్మ ప్రసాద్, అత్తె సత్యం, బాలరాజు, నాగేశ్వర రావు, సారయ్య, కటకం నరసింహారావు, బుడగం రాము, ముద్దం సాంబయ్య, బుస్సీ శ్రీను, యగ్గడి శ్రీరాం, సత్యం, అచ్చ నవీన్, జానకిరావు, ఆకిరెడ్డి సతీష్, బరపటి వెంకన్న ,అనంతారం ఉప సర్పంచ్ పూజారి వెంకన్న, కరకగూడెం బుడగం రాము తదితరులు పాల్గొన్నారు..





# కోతుల నివారణకు బోనకల్ గ్రామ సర్పంచ్ వినూత్న ప్రయత్నం

- **ఎలుగుబంటి వస్త్రాలు ధరించి వీధుల్లో విహారం**

**బోనకల్,డిసెంబర్ 29,(డీడీ9 వార్త):**
పంచాయతీ ఎన్నికలు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ సందర్భంగా మండల కేంద్రం లోని బోనకల్ గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో కోతులు బెడద నివారించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ తెలిపారు,కొంతమంది వ్యక్తులను ఎలుగుబంటి,కొండముచ్చు వేషధారణలో వస్త్రాలు ధరించి గ్రామంలోని విధుల్లో తిప్పడంతో అది చూసిన కోతులు పరుగో పరుగు అంటూ హడలెత్తిపోతున్నాయి.ఈ కార్యక్రమం గ్రామ వార్డు సభ్యులతో కలిసి సోమవారం గ్రామంలో కోతులను నివారించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.కోతుల బెడద తగ్గే వరకు నిత్యం ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కొండా తెలిపారు.

# అక్క.. ఎందుకు ఇంత చిన్నచూపు..??

- **నువ్వు తలుచుకుంటే మా మండలాల అభివృద్ధి జరగదా..?**
- **రోడ్లు మరమ్మత్తులు అయ్యేదాకా ఇసుక లారీలను ఆపివేయాలి.**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు.**

**డిసెంబర్ 29 డిడి9 వార్త వెంకటాపురం.**

మంత్రి సీతక్క తలుచుకుంటే రెండు మండలాల అభివృద్ధి ఎంత అని ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ప్రశ్నించారు. అధిక ఇసుక క్వారీలకు అనుమతులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రోడ్ల పరిస్థితి పూర్తిగా అస్త వ్యస్తంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో అధికంగా ఇసుక క్వారీలకు పర్మిషన్లు ఇవ్వడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని, ఈ క్రమంలో వెంటనే ఇసుక క్వారీలకు అనుమతులు నిలిపివేయాలని మంత్రి సీతక్కకు ఆయన విన్నపం చేశారు. ఇసుక క్వారీల వల్ల అన్నదమ్ముల కలిసి ఉన్న గ్రామస్తులు ఈరోజు శత్రువులుగా తయారవుతున్నారని, ఇసుక రవాణా కారణంగా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని , ప్రజల దైనందిత జీవితం అస్తవ్య




స్తంగా మారిందని, అదేవిధంగా వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లాలంటే సుమారు 6 గంటల సమయం పడుతుందని, రోడ్ల దుస్థితికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రయాణం కష్టంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం వాజేడు మండలాలపై మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించి ఒకసారి స్వయంగా పరిశీలిస్తే రెండు మండలాలు అభివృద్ధి బాటపట్టే అవకాశం ఉందని, ముఖ్యంగా రోడ్ల మరమ్మత్తులు ఇసుక క్వారీల నియంత్రణపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి సీతక్కను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు పేర్కొన్నారు.

# మారింది పేరు మాత్రమే

- **కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాలు మానుకోవాలి**
- **బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్**

**మహాదేవపూర్ డిసెంబర్ 29 ( డిడి 9వార్త )**

ఉపాధి హామి పథకానికి పేరు మాత్రమే మారింది పథకం లో ఎలాంటి మార్పులుu జరగలేదని బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఉపాధి హామీ పేరు మార్పుపై కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని, మారింది పేరు మాత్రమే అని, ఉపాధి హామీ పథకం కాదు అని,ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచారని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు వేతనం 100 నుంచి 150 రూపాయలు మాత్రమే వుండేదాని, బీజేపీ ప్రభుత్వం వచ్చాక దాన్ని రెట్టింపు చేసి సుమారు 300 రూపాయలకు పెంచిదని, ఈరోజు తెలంగాణా రాష్ట్రం లో ప్రజలలో బీజేపీ పై పెరుగుతున్న ఆదరణ చూసే కాంగ్రెస్ నాయకులు అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు . ఆరు గ్యారెంటీ ల పేరుతో గద్దె నెక్కి, వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, తెలంగాణాలో కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అందుకే ఈరోజు ప్రజలను తప్పుతోవ పట్టించడానికే,ఈ పథకం పేరును అడ్డు పెట్టుకొని బీజేపీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని, తప్పకుండా రానున్నది తెలం



గాణాలో బీజేపీ ప్రభుత్వమేనని రానున్న రోజుల్లో ప్రజలే మీకు వారి ఓటు ద్వారా సారి అయినా బుద్ధి చెపుతారని ఆయన అన్నారు

# జైళ్ల శాఖ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం..

- **ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సమ్మారెడ్డి (ఎస్ జి పి ఎ టి రాష్ట్ర కార్యదర్శి),సింగిరెడ్డి(స్టేట్ వైస్ ప్రెసిడెంట్)**

**మణుగూరు. డిసెంబర్ 29 (డి డి 9వార్త)**

జైళ్ల శాఖ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ వారి యొక్క సర్వసభ్య సమావేశం ది.281225 ఆదివారం నాడు శ్రీ చిర్రా.రాధాకృష్ణ అధ్యక్షతన R&B వరంగల్ జిల్లా పెన్షన్ దారుల సంఘం. పాత బస్ డిపో హనుమకొండ. యందు నిర్వహించారు. జైళ్ల శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ నార్లగిరి. సమ్మయ్య అతిధులను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ జి పి ఎ టి. రాష్ట్ర కార్యదర్శి శ్రీ సమ్మిరెడ్డి హాజరై పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న సమస్యలను,రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావలసిన బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను కూడా విడుదల చేసి, పి ఆర్ సి ను వెంటనే ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ చిర్రా. రాధాకృష్ణ అధ్యక్షోపన్యాసం చేస్తూ... రాష్ట్ర వ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘాలను ఏర్పాటు చేసుకుని,సంఘాలను రిజిస్టర్ చేయించి తెలంగాణ వ్యాప్తంగా నిద్రాణావస్థలో ఉన్న విశ్రాంత ఉద్యోగులను సంఘటిత పరచి, వారి సంక్షేమం గురించి అవలంబించవలసిన కార్యక్రమాల సాధ్య సాధ్యాలను వివరించారు. సంఘం యొక్క కమిటీ సభ్యులలో ఎవరైనా అనారోగ్యంతో ఉంటే వారి నివాసాలకు వెళ్లి పరామర్శించడం, వారి వ్యక్తిగత విషయాలలో ఏర్పడ్డ సమస్యలను అడిగి తెలుసుకుని తమ సంఘం ద్వారా వాటిని పరిష్కరించుకున్నామని వారు తెలిపారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుంచి సంఘాలను, వాటికి కమిటీలను ఏర్పాటు చేసి, రాబోయే రోజుల్లో సంఘాన్ని అన్నివిధాలా బలోపేతం చేస్తున్నామని తెలిపారు.అందుకోసం ఉమ్మడి రాష్ట్ర జైళ్ల శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ వారి సహకారం కోరతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుకుమార్ రెడ్డి (R&B అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్). జైళ్ల శాఖ వైస్ ప్రెసిడెంట్ కె.నరసయ్య, జాయింట్ సెక్రటరీ కె. ఐలయ్య, జి.సమ్మయ్య, అశోక్ రాజు, ఆర్ ఎన్.స్వామి, నాగూర్ వలీ, మరియు విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








# కాలువ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలని వినతి

**మంథని డిసెంబర్ 29 (డిడి 9 వార్త)**

కాలువ పూడిక తీత లేకపోవడంతో నీరు అందక రైతుల ఇబ్బంది పడుతున్నారని వెంటనే కాలువ పూడికతీత తీయాలని నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కన్నాల మల్లేపల్లి నుండి మంథని పోచమ్మ వాడ వరకు వచ్చే కాలువ పూడికతీత పనులు రైతుల ఇబ్బంది దృష్టిలో పెట్టుకొని వెంటనే చేపట్టాలని, దాదాపు 1800 ఎకరాలకు సాగునీరు అందించే కాలువ పునరుద్ధరణ కోసం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి సత్తయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సురేష్, నరేడ్ల చందు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి హెడ్ ఆఫీస్‌లో ప్రోటోకాల్ ఉల్లంఘన

- **సీఎండీ, డైరెక్టర్ల అనుమతి లేకుండా కనీస వేతన బోర్డు చైర్మన్ చర్యలపై గుర్తింపు సంఘం ఆగ్రహం**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 29 (డిడి9 వార్త):**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) హెడ్ ఆఫీస్‌లో సీఎండీ, డైరెక్టర్ల అనుమతి లేకుండా కనీస వేతన బోర్డు చైర్మన్ ఏకపక్షంగా సమావేశం నిర్వహించడం తీవ్ర దుమారం రేపింది. సంస్థ ప్రోటోకాల్‌ను విస్మరించి అధికారుల గైర్హాజరీలో కార్యాలయాన్ని తన అదుపులోకి తీసుకోవడం అప్రజాస్వామికమని సింగరేణి గుర్తింపు సంఘం మండిపడింది. ఈ అనధికారిక సమావేశం చెల్లదని ప్రకటిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు గుర్తింపు సంఘం నేతలు స్పష్టం చేశారు.



# నెట్, సిగ్నల్ రాక ఇబ్బందులు

**కన్నాయిగూడెం,డిడి9వార్త,- డిసెంబర్ 29:-**

2జీ నుంచి 4జీకి వచ్చేశాం. అయినా ఏజెన్సీ ప్రాంతమైన కన్నాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో నేటికీ సెల్ సిగ్నల్స్ అందట్లేదు. కాల్ డ్రాప్, కాల్ జంప్, కాల్ కట్ లాంటి ప్రాబ్లమ్స్ను యూజర్స్ ఎదుర్కొంటున్నారు. కొన్ని పల్లెల్లో ఇంటర్ నెట్ సౌకర్యమే లేదు. సిగ్నల్స్ కోసం మిద్దెలు, చెట్లు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి నెట్ సిగ్నల్ వచ్చే విదంగా చూడాలని బీసనల్ వినియోగదారాలు కోరుతున్నారు.



## నాగమ్మ తనను మనవడిలా పలకరించేది

- **ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి**
- **ఉపసర్పంచ్ బానోతు కొండ**

**బోనకల్,డిసెంబర్ 29(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలోని మరిది నాగమ్మ ఇటీవల మృతి చెందింది ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ కొండ హాజరయ్యి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ నాగమ్మ తనను మనవడిలా పలకరించేదని, ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని పరామర్శించారు. నాగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కొండ భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో శివ, మాజీ వైస్ ఎంపీపీ రమేష్,వార్డు మెంబర్లు అంతటి శ్రీను,తేలూరి రమేష్,అంతటి రవి ప్రసాద్,ఎస్ కే మీరా,అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---

## పురగిరి క్షత్రియ( పెరిక) కులస్తులు ఏకంకండి

**కరకగూడెం డిసెంబర్ 30 డి డి 9 వార్త:**

భద్రాద్రి జిల్లా కరకగూడెం, పినపాక మండలాల్లో రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి ముత్తయ్య గారు పర్యటించి భద్రాద్రి జిల్లా పెరిక సంఘం నూతన కమిటీ ఎన్నిక సమావేశ కార్యక్రమం జనవరి 4వ తేదీన పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద గల భవాని ఫంక్షన్ హాల్ నందు జరుగు కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య గారితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రంగారావు గారు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కన్వీనర్ అంకత ఉమామహేశ్వరరావు గారు జిల్లా కార్యదర్శి పూజారి వెంకటేశ్వర్లు గారు రాష్ట్ర నాయకులు తిప్పని శ్రీనివాసరావు గారు పిలుపునిచ్చారు. సోమవారం కరకగూడెం మండలంలోని అనంతరం ,కరకగూడెం, బట్టుపల్లి గ్రామాలతో పాటు పినపాక మండలంలోని గోపాలరావుపేట, దుగ్గినేపల్లి గ్రామాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం ఐక్యతగా ఉండాలని అప్పుడే మనకు గుర్తింపు లభిస్తుందన్నారు. నూతనంగా పంచాయతీ ఎన్నికలలో గెలిచిన ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘంలోని 41 గ్రామాల పేద కుటుంబంలోని వారికి గ్రామానికి ఒకరికి చొప్పున 41 కుట్టుమిషన్లు హైదరాబాద్ సంఘీయులు గౌరవనీయులు కానుగంటి శ్రీనివాస్ గారు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నికను, జిల్లా కమిటీ సమావేశంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంకత మల్లికార్జున్ రావు గారు, చిట్టి వెంకటేశ్వర్లు గారు, అనంతారం ఉప సర్పంచ్ పూజారి వెంకన్న గారు, అత్తే నాగేశ్వరరావు, కొమ్మ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ అత్తి సత్యనారాయణ, అత్తే బాలరాజు, అత్తే చిన్న నాగేశ్వర రావు, అత్తి సారయ్య, కటకం నరసింహారావు, కరకగూడెం పంచాయతీ ఉపసర్పంచ్ బుడగం రాము, ముద్దం సాంబయ్య, బుస్సి శ్రీనివాసరావు, ఎగ్గడి శ్రీరామ్ మూర్తి, తోగూడెం ఉప సర్పంచ్ అచ్చ నవీన్ గారు, దుగ్గినేపల్లి ఉప సర్పంచ్ ఆకుల సందీప్, ఉగ్గే నరేష్, బత్తుల లక్ష్మీనారాయణ, పూజారి ఆదినారాయణ, బత్తుల ప్రణీత్, ఉగ్గే సురేష్,ఎగ్గడి సత్యం, ఆకిరెడ్డి సతీష్, బరపటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**చిట్యాల డిసెంబర్ 29 (డిడి 9 న్యూస్)**

చిట్యాల మండల కేంద్రంలో అన్ని వసతులతో కూడిన నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలని పోటీ పరీక్షల కోసం నిరుద్యోగులు చదువుకునే విధంగా గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ తో పాటు వసతులు సమకూర్చే విధంగా నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్ అన్నారు. సోమవారం చిట్యాల మండల తహసీల్దార్ కు మండల కేంద్రంలో నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు




చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయం గ్రామపంచాయతీలో చిన్న గది లో నిర్వహించడం వల్ల పాఠకులకు ఇబ్బందికరంగా ఉందని గ్రామ పంచాయతీ భవనం కూడా శిథిలావస్థకు చేరడంతో పాఠకులు భయంతో పత్రికలు తదితర పుస్తకాల పఠనం చేస్తున్నారని తెలిపారు. మండల కేంద్రంలో నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని అంత వరకు వేరే నూతన భవనంలో ప్రస్తుత శాఖ గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసి అన్ని పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచాలని దానికోసం ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు ఫోన్లతో కాకుండా పుస్తకాలతో గడిపినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. గ్రంథాలయాలకు తరచుగా వెళ్లి పుస్తక పఠనం చేయడం వలన మంచి విజ్ఞానవంతులు కావచ్చు అని తెలిపారు. కొంతమంది నిరుద్యోగులు పోటీ పరీక్షల కోసం బయట ప్రైవేట్ సంస్థల్లో కోచింగ్ తీసుకోలేని వారు గ్రంథాలయాల్లో ఉచితంగా ప్రిపేర్ అయ్యేందుకు సంబంధిత పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జ్ఞానాన్ని పెంపొందించడానికి సామాజికంగా ప్రజలను విద్యార్థులను చైతన్యవంతం చేయడంతో పాటు జ్ఞానవంతులుగా తయారు చేసేందుకు అధునాతనమైన అన్ని వసతులతో కూడిన గ్రంథాలయాన్నిమండల కేంద్రంలోఏర్పాటు చేయడానికిస్థానిక ఎమ్మెల్యే ప్రజా అధికారులు నాయకులు కృషి చేయాలని సురేష్ కోరారు. వంశీ కృష్ణ, సాయి తదితరులు ఉన్నారు.

---

# సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు శిక్షణ

- **పాల్గొన్న సీఆర్పీఎఫ్ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు.**

**డిసెంబర్ 29 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ కనూండెంట్ ప్రశాంత్ శ్రీవాస్తన, సెకండ్ కమాండెంట్ జంగ్ ఫేర్ మాట్లాడుతూ మండంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పై టైలరింగ్ ఎలక్ట్రిషన్,




కంప్యూటర్, మొబైల్ రిపేరింగ్, సోలార్ ప్లేట్ ఫిటింగ్ పై నెల రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకోవాలని, యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, యువత సమాజంలో బాధ్యతతో మెలగాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం స్థానిక అధికారులు సీఐ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు. వనసమాఖ్య స్వచ్ఛంద సంస్థ సిఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

---

# మూత్రశాలలు మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రం లో నూతన బస్టాండ్ నిర్మాణంలో భాగంగా గతంలో ఉన్న మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మాణ పనులకు (సిమెంటు బస్తాలు ఇతర సామాగ్రి) కోసం ఉపయోగిస్తున్న తరుణంలో ఆయా ముత్ర శాలలు మరుగుదొడ్లు ఉపయోగంలో లేకుండా పోయాయని దానివల్ల ములుగు జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల పది మండలాలు నుండి వివిధ గ్రామాల నుంచి వస్తున్న ప్రజలు విద్యార్థులు యువకులు మహిళలు అందరు కూడా మూత్రశాలలు మరుగుదొడ్లు లేక చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నూతనంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రయాణ ప్రాంగణంలో కూడా ఒక్క మూత్రశాల మరుగుదొడ్డి మాత్రమే ఉన్నాయని సరిపడ వసతులు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఆయా సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మహేంద్ర జి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ములుగు మండల బాధ్యులు రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా నూతన బస్టాండ్ నిర్మాణం కోసం పాత బస్టాండ్ ను కూల్చివేసి పక్కనే ఉన్న నూతనంగా 12 నుండి 18 లక్షల బడ్జెట్ ప్రజాధనంతో నిర్మించి కనీసం సంవత్సర కాలం పూర్తి కాకుండానే నూతన బస్టాండ్ నిర్మాణంలో భాగంగా ఆయా మూత్రశాలలు మరుగుదొడ్లను ఉపయోగంలో లేకుండా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి దానివల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణం పక్కనే ఉన్న మున్సిపాలిటీ పరిధిలోని మూత్రశాలల మరుగుదొడ్లను గతంలో ఎప్పుడో నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ఆయన నిర్మాణానికి సంబంధించిన బడ్జెట్ నిధులు విడుదల చేయకుండా ఆయా మూత్రశాల మరుగుదొడ్లను ఉపయోగంలోకి తీసుకురాకుండా గతంలో *గ్రామపంచాయతీ అధికారులు , ఇప్పుడు మున్సిపాలిటీ అధికారులు * *మండల పరిషత్ అధికారి * నిర్లక్ష్యం చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పరిశీలన వరకే పరిశీలించి వదిలేస్తున్నారని అన్నారు. గతంలో కోతుల సమస్య మీద అనేక దఫల్లా ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ ఆయా సమస్య ఇంకా పరిష్కారం కాలేదని అన్నారు అలాగే జిల్లా కేంద్రంలో వీధి కుక్కలు తీవ్రమైన చర్మ వ్యాధులతో జనావాసంలో సంచరిస్తున్నాయని ఆ విధమైన చర్మ వ్యాధులు ప్రజలకు కూడా అంటువ్యాధులు లాగా సోకి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉంటుందని ఆయా విధి కుక్కలను నిర్మూలించాలని కోరారు. వెంటనే అధికారులు స్పందించి ములుగు జిల్లా కేంద్రం బస్టాండ్ నిర్మాణం త్వరగా పూర్తిచేయ్యాలని లేనియెడల ఇక్కడ కూడా తాత్కాలిక మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి మూత్రశాలలు మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురావాలి బస్టాండ్ నిర్మాణం పూర్తి కావడానికి ఇంకా ఆరు నెలలు సంవత్సరకాలం పట్టే పరిస్థితి ఉంది కాబట్టి మున్సిపాలిటీ పరిధిలోని మూత్రశాలలను త్వరితగతినంగా ప్రజల అవసరాలరీత్యా ఉపయోగం లోకి తీసుకురావాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరిని సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు చంటి రాజేందర్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ పూర్తిగా వ్యతిరేకం

- **బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పోరాటం చేయటం లేదు**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**బోనకల్,డిసెంబర్ 29(డీడీ9 వార్త):**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎంతో ఆర్భాటంగా ప్రకటించారని, కానీ ఎందుకు అమలు చేయలేదు సమాధానం చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నిలదీశారు.రిజర్వేషన్లకు బిజెపి ఆర్ఎస్ఎస్ పూర్తి వ్యతిరేకమన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం బోనకల్ మండల కేంద్రంలోని ఎస్డిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2026 సంవత్సరం పోరాటాలకు నిలయం కానున్నది అన్నారు. అనేక రకాల సమస్యలు మన ముందుకు వస్తున్నాయన్నారు. వాటిని పోరాటాల ద్వారా పరిష్కారం చేసుకోవాలని అందుకు సీపీఐ(ఎం) శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలలో పట్టు సాధించాలంటే మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విధానాన్ని సీపీఐ(ఎం) పూర్తిగా సమర్థిస్తుందని కానీ అది అమలు చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వంపై 42 శాతం రిజర్వేషన్ అమల కోసం ఎందుకు పోరాటం చేయడం లేదు సమాధానం రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపిని మెడలో ఉంచి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాటకాలు ఆడుతుందని వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు. సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించకుండా నామినేటెడ్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని ఆ విధానాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. నామినేటెడ్ విధానం వలన సహకార సంఘాలు నిర్వీర్యం అవుతాయని దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. చిరుమర్రి ముదిగొండ బోనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అతి ఘోరంగా ఓడిపోయిందన్నారు. సీపీఐ(ఎం), బీఆర్ఎస్ అభ్యర్థులు అఖండ విజయం సాధించారన్నారు. గ్రామాలలో అతి తక్కువ తేడాతో ఓడిపోయామన్నారు. ఖమ్మం జిల్లాలో 64 స్థానాల్లో పోటీ చేసి 26 స్థానాల్లో విజయం సాధించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన లోపాలను సరిదిద్దుకొని రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ, సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు చింతల చెరువు కోటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడారు. ఈ సమావేశంలో మధిర నియోజకవర్గంలోని మండలాల కార్యదర్శులు మంద సైదులు, పడకంటి మురళి, కిలారి సురేష్, బట్టు పురుషోత్తం, డివిజన్ కార్యదర్శి సభ్యులు పాపినేని రామ నర్సయ్య, సేలం నరసింహారావు, పయ్యావుల ప్రభావతి, నియోజకవర్గంలోనే నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, మండలాల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో చలి పిడుగు... చిన్నపిల్లలు–వృద్ధులపై ముప్పు!

- **ప్రజలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే...**



**మంథని, డిసెంబర్ 29 (డిడి 9 వార్త);**

తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా తీవ్రమైన చలి వాతావరణం కొనసాగుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగులతో బాధపడేవారిపై చలి తీవ్ర ప్రభావం చూపుతోంది. తెల్లవారుజామున మంచు ముసురు, ఉదయం పొగమంచు కారణంగా జలుబు, దగ్గు, జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**ఎక్కువగా ప్రభావితమయ్యే వర్గాలు**

చిన్నపిల్లలు వృద్ధులు గుండె, ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు రోడ్లపై జీవించే నిరాశ్రయులు చలితో వచ్చే ఆరోగ్య సమస్యలు జలుబు, దగ్గు, జ్వరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కీళ్ల నొప్పులు రక్తపోటు హెచ్చుతగ్గులు చిన్నపిల్లల్లో న్యుమోనియా ప్రమాదం

**చలికాలంలో తప్పనిసరి జాగ్రత్తలు**

చిన్నపిల్లల కోసం పిల్లలకు పూర్తిగా కప్పేలా దుస్తులు ధరింపజేయాలి తెల్లవారుజామున బయటకు తీసుకెళ్లకూడదు వేడి నీటితో స్నానం చేయించాలి

**తల్లి పాలు / పోషకాహారం తప్పనిసరి**

జలుబు లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి వృద్ధుల కోసం చలి గాలికి నేరుగా తగలకుండా జాగ్రత్త గోరువెచ్చని నీరు మాత్రమే వాడాలి రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా ఉండాలి క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలి ఛాతిలో నొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలి సాధారణ ప్రజల కోసం ఉదయం పొగమంచు తగ్గే వరకు బయటకు వెళ్లవద్దు వేడి ఆహారం, గోరువెచ్చని పానీయాలు తీసుకోవాలి మద్యం సేవించి చలిని తగ్గించుకోవద్దు (ప్రమాదకరం) రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వం–అధికారుల చర్యలు**

చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని వైద్య శాఖ సూచించింది. నిరాశ్రయుల కోసం షెల్టర్లు, దుప్పట్లు అందించాలని స్థానిక సంస్థలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

**వైద్యుల హెచ్చరిక**

"చలిని నిర్లక్ష్యం చేస్తే చిన్న సమస్య కూడా ప్రాణాపాయంగా మారే అవకాశం ఉంది. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి" – వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు

**చలికాలంలో జాగ్రత్తే భద్రత...**

చిన్నపిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

# పీపీఎల్‌లో ఆర్డీ సిక్సర్స్ టీం భారీ స్కోరు




**పెద్దపెల్లి బ్యూరో, డిసెంబర్ 29 (డిడి9 వార్త):**

పెద్దపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో భాగంగా ఆదివారం ఆర్డీ సిక్సర్ టీం భారీ స్కోరును నమోదు చేసింది. బండి బుల్డోజర్స్ టీం పై నిర్ణీత 10 ఓవర్ల మ్యాచ్‌లో ఒక వికెట్ నష్టపోయి 135 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఆర్డీ సిక్సర్ టీం ప్రధాన బ్యాట్స్‌మెన్ క్రాంతి పరుగుల సునామీ సృష్టించాడు. అతి తక్కువ బంతుల్లో 101 పరుగులతో ఈ టోర్నీలోనే తొలి సెంచరీని నమోదు చేసి ఘనత సాధించాడు. క్రాంతి మెరుపు ఇన్నింగ్స్ ఆర్డీ సిక్సర్స్ నిర్ణీత 10 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 135 పరుగుల భారీ స్కోరు సాధించి ఘనవిజయం నమోదు చేసింది.

## మణుగూరు బస్ స్టేషన్ కోసం నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు. డిసెంబర్ 29 (డి డి 9వార్త)**

సోమవారం నుండి ప్రారంభమైన అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన నియోజకవర్గం లోని మణుగూరు మండలం లోగల ఆర్ టి సి డిపో శిథిలావస్థలో ఉందని, గత 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆర్ టి సి డిపో, మరియు ప్రక్కనే నిర్మించినటువంటి చిన్న బస్ స్టేషన్ కూడా శిథిలావస్థలోనే ఉందని, నిత్యం వేలాది మంది ప్రయాణించే



మణుగూరు పట్టణానికి ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని వసతులతో కూడిన నూతన బస్ స్టేషన్ ను నిర్మించేందుకు గౌరవ మంత్రి గారికి స్పీకర్ ద్వారా నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# నూతన ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం..

**మణుగూరు. డిసెంబర్ 29 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల.సురేష్, పగిడేరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గువ్వా. రాంబాబు, సమితి సింగారం గ్రామ పంచాయతీ 11 వ వార్డు సభ్యులు మాదాడి. రాజేష్‌లను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు & శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి మల్లెమొగ్గల. రంగారావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ (పేదల) వైద్యుడు మృతి..

- **50 సంవత్సరాలుగా రెండు మండలాల ప్రజలకు పరిచయం.**

**డిసెంబర్ 29 డిడి 9 వార్త వెంకటాపురం.**


ములుగు జిల్లా వాజేడు మండలం ప్రగల్లపెల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కాసిం(69) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అయినను మెరుగైన చికిత్స కోసం వరంగల్ కి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సుమారు 50 సంవత్సరాల క్రితం తమిళనాడు నుండి ప్రగల్లపల్లికి వచ్చి ఆయన కుటుంబం స్థిరపడినారు.. వాజేడు వెంకటాపురం మండలాల్లో ఆయనకు పేదల వైద్యుడు అనే పేరు ఉంది. అతి తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యాన్ని ఆయన రోగుల ఇంటి వద్దనే వైద్యం అందించేవారు, ఆయన మృతితో రెండు మండలాల ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన నుంచి వైద్య సేవలు పొందిన ప్రజలు గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# రేణుక కనుసైగల్లో గురిజాల గోపి రాజకీయ పునరాగమనం

- పార్టీ కోసం పోరాటాల పునాది వేసిన గురజాల
- పినపాకలో కాంగ్రెస్ ఉనికి కాపాడిన కరడుగట్టిన లీడర్
- ధర్నా, రాస్తారోకాల్లో ముందువరుసలో గోపి
- యువతకు దిశ చూపిన నేతగా గురిజాల గోపి..
- మహిళా శక్తికి బలం చేకూర్చిన గోపి సేవలు
- పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడు
- రేణుక అక్షరమండలి పేరుతో సామాజిక ఉద్యమాలు
- రాజకీయాల్లో మరింత చురుకైన పాత్రకు సిద్ధమవుతున్న గోపి







**మణుగూరు. డిసెంబర్ 29**
**(డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి రాజకీయంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పినపాక నియోజకవర్గంలో పార్టీ జెండాను నిలబెట్టిన నాయకుల్లో గురిజాల గోపి ముందువరుసలో నిలిచిన పేరు. పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిన దశలో కూడా గోపి కాంగ్రెస్ సిద్ధాంతాలను వదలకుండా, కార్యకర్తలతో కలిసి పినపాకలో పార్టీ ఉనికిని నిలబెట్టేందుకు తన శక్తిని మొత్తం వినియోగించాడు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసిన ఆయన, యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాడు. అధికారంలో లేని సమయంలో పార్టీ కార్యాలయాలు నిస్సహాయంగా మారినప్పటికీ, గోపి తన సొంత వనరులతో కార్యక్రమాలు నిర్వహిస్తూ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపాడు. రాస్తారోకాలు, ధర్నాలు, నిరసనలు, సమావేశాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను పార్టీ వేదికలపైకి తీసుకొచ్చాడు. రైతు సమస్యలు, ఉపాధి హామీ, పేదల హక్కులపై ఆయన చేసిన పోరాటాలు స్థానికంగా పెద్ద చర్చకు దారితీశాయి. మహిళా శక్తిని రాజకీయాల్లోకి తీసుకురావడంలో గోపి చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తించబడింది. పినపాక నియోజకవర్గంలో అనేక మంది మహిళా కార్యకర్తలను తయారుచేసి, వారిని పార్టీ కార్యక్రమాల్లో ముందుకు తెచ్చాడు. యువతలో రాజకీయ అవగాహన పెంపొందిస్తూ వారిని కేడర్‌గా మలచడంలో గోపి కీలక పాత్ర పోషించాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా పార్టీ జెండా పడిపోకుండా కాపాడిన నాయకుడిగా ఆయన పేరు ప్రజల్లో స్థిరపడింది. కాలక్రమేణా పార్టీలోకి ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు రావడంతో సీనియర్ కార్యకర్తలకు ప్రాధాన్యం తగ్గిన పరిస్థితులు ఎదురయ్యాయి. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం గోపిని పక్కన పెట్టి వేరే వ్యక్తులకు బాధ్యతలు అప్పగించడంతో ఆయనకు కొంత నిరాశ తప్పలేదు. అయినప్పటికీ పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో గోపి పార్టీని వీడలేదు. కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో 'రేణుక అక్షర మండలి' అనే పేరుతో సామాజిక కార్యక్రమాలు ప్రారంభించాడు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు, యువతకు శిక్షణా శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నాడు. నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలపై మార్గదర్శనం, మహిళలకు స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలలో చేరువయ్యాడు. రాజకీయాలకు దూరంగా ఉన్నా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించాడు. ప్రస్తుతం మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి కనుసైగల్లో మళ్లీ రాజకీయంగా చురుకుగా మారేందుకు గోపి సిద్ధమవుతున్నాడు. రేణుక ఆశీస్సులతో పార్టీ కార్యక్రమాల్లో మరింత సక్రియంగా పాల్గొనాలని భావిస్తున్నాడు. తన అనుభవాన్ని పార్టీ బలోపేతానికి ఉపయోగించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాడు. పినపాక నియోజకవర్గంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను సమీకరించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. సీనియర్ నాయకుడిగా అనుభవం, కేడర్‌పై పట్టుబలం, ప్రజలతో ఉన్న అనుబంధం ఆయనకు ప్రధాన బలం. రాజకీయంగా మరోసారి కీలక బాధ్యతలు చేపట్టాలన్న ఆశతో ఆయన అడుగులు వేస్తుండటంతో, పినపాక రాజకీయాల్లో గురిజాల గోపి పునరాగమనం ఆసక్తికరంగా మారిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.





# ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సత్కారం..

**మణుగూరు. డిసెంబర్ 29**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామపంచాయతీ కి కొద్దిరోజుల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత, వారి భర్త మరియు కూనవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అయిన బాలకృష్ణ (బాలు) లను సోమవారం నాడు సాయంత్రం ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేయాలని,గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగ.రవిబాబు, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఆడిటర్ కోరెం. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పాయం. రంగారావు,మణుగూరు మండల అధ్యక్షుడు పూనెం. రామక్రిష్ణ మరియు గ్రామ పెద్ద ఏనిక.సమ్మయ్య, గొర్రె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.